క్లుప్తంగా

మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి

నల్లకుంట: తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి (టీబీఎస్ఎస్) ఆధ్వర్యంలో నల్లకుంటలోని సమితి కార్యాలయంలో ఉమ్మడి ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 26వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణా రావు, ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, కోశాధికారి మంత్రి సునీల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి బాలచందర్ శర్మ, జిల్లా సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, గూడ రాజేశ్వర రావు, ఎస్. రఘు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



విద్యార్థులతో ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం ప్రతినిధులు

నల్లకుంట: ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నల్లకుంట తిలక్‌నగర్‌లోని ఓ పాఠశాలలో విద్యార్థులకు 'ఆధునిక భారత దేశం' అనే అంశంపై ఆదివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయం ప్రతినిధులు డాక్టర్ రవీంద్ర, జ్యోతి, విజయ, సీహెచ్. లలిత, శ్రీనివాస్, శారద, సీహెచ్. మురళీకృష్ణ పాల్గొన్నారు.

'మేలిమి చింత' పుస్తకావిష్కరణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ రచయిత ప్రమోద్ ఆవంచ రచించిన 'మేలిమి చింత' కవితా సంపుటిని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విక్షణం ఎడిటర్ ఎస్.వేణుగోపాల్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠకులకు అర్థమయ్యేలా పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రముఖ కవి యాకుబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, డాక్టర్ వద్ది చంద్రమోహన్, గూలాబీల మల్లారెడ్డి, డాక్టర్ రూప్ కుమార్ డబ్బి కార్, పాలకుట్టి కృష్ణ మూర్తి, తిరునగరి వేదంతసూరి, కందుకూరి అంజయ్య, చల్ల రామఫణి, కాసుల ప్రతాప రెడ్డి, గాజోజు నాగభూషణం, నెల్లుట్ల రాధా మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

'స్థానికం'లో బేడ బుడిగ జంగాలకు ప్రాధాన్యతనివ్వాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బేడ బుడిగ జంగాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బేడ బుడిగ హక్కుల జంగాల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మణ్యం డిమాండ్ చేశారు. సుందర్యవిజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమకు రిజర్వేషన్ ఫలాలు అందకపోవడంతో విద్య, రాజకీయాలకు ఆమడ దూరంలో ఉన్నారన్నారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం ఆనందంగా ఉందని, ఇప్పటికైనా రిజర్వేషన్ ఫలాలు అందేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కడమంచి సహదేవుడు, ప్రధాన కార్యదర్శి కల్లెం శ్రీనివాసులు, కోశాధికారి పి. కోటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్యాణ్ రాజు, బాలరాజు, పడమటి చెన్నయ్య, రమేశ్, కడమంచి రాంబాబు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పూలే, అంబేడ్కర్, జగ్జీవన్ రావు తదితర మహనీయుల ఆశయాలను కొనసాగించాలని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాలా పురుషోత్తం అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బంధు సొసైటీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రొఫెసర్ గుండె డప్పు కనకయ్య రచించిన 'ఫెయిడెడ్ కలర్స్' పుస్తకాన్ని ఇటిక్యాలా పురుషోత్తం మాదిగ కేక పుస్తకాన్ని ఎమ్మెల్యే మందుల సమేల్, హైటెక్ ఔషధం పుస్తకాన్ని ఏబీసీ కార్యదర్శి సంపత్ కుమారు ఆదివారం ఆవిష్కరించారు. రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ అధికారి భరత్ భూషణ్, పల్లెల వీరస్వామి, చిలుక భాస్కర్, ప్రొఫెసర్ తిరుపతి పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలు కొనసాగిస్తాం

చిక్కడపల్లి: బీజేపీ స్థాపించి 45 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి విగ్రహాలను శుద్ధి చేస్తున్నామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లోని అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాలను బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి ఆదివారం విగ్రహాలను కడిగి శుద్ధిచేశారు. డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్‌కుమార్, నేతలు శ్రీకాంత్, ఉమేశ్, సత్యం, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనారాయణ, సతేయంధర్, నరిసంహ, చీర్ల యాదగిరి, డి.కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు తరలిరావాలి

సమావేశంలో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్



ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జైసింహ, శ్రీనివాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ముషీరాబాద్: వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. భోలక్‌పూర్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. సభ కోసం కార్లు, బస్సులు ఏర్పాటు చేస్తామని ప్రతి డివిజన్ నుంచి 500 లకు పైగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. ఈ సందర్భంగా భోలక్‌పూర్ దేవీచౌక్ నుంచి భారీ బ్యానర్‌తో ర్యాలీ తీశారు. ప్రజలను కలుస్తూ సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, సీనియర్ నాయకులు బింగి నవీన్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఆలీ, రాష్ట్ర నాయకుడు రహీం, షరీఫ్, నాయకులు శంకర్‌గౌడ్, మున్వర్‌చాంద్, ఆనంద్, చాంద్‌పాషా, ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ డివిజన్‌లో..

ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని ఆయిషా ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ముఠా జైసింహ హాజరై మాట్లాడుతూ.. సభకు నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గుప్తా, బీఆర్ఎస్ వాణిజ్యసెల్ అధ్యక్ష, కార్యదర్శులు టెంట్‌హౌస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, సీనియర్‌నాయకులు పి.శ్రీధర్‌చారి, నందికంటి గోపాల్‌రావు, బీఎం శ్రీనివాస్, శోభ తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

అంబర్‌పేట: బీఆర్ఎస్ వరంగల్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బతుకమ్మకుంటలోని ఓ హోటల్‌లో గోల్నాక డివిజన్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, భూపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా షిర్డీ సాయిలక్ష్మీ మహా యజ్ఞం

కవాడిగూడ: షిర్డీ సాయిలక్ష్మీ మహాయజ్ఞం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 26 ఏళ్లుగా ఈ మహా యజ్ఞం షిర్డీలో నిర్వహించామని, ఈసారి మొదటిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించామని మేనేజింగ్ ట్రస్టీ అరుణ్ షిండే గైక్వాడ్ పాటిల్ తెలిపారు. 999 హోమ గుండాలు ఏర్పాటు చేసి నిర్వహించిన ఈ కార్యక్రమానికి సాయి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. షిర్డీ సాయిబాబా లక్ష్మీబాయికి స్వయంగా ఇచ్చిన 9 నాణేలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. మాజీ మంత్రి గీతారెడ్డి, శైలజ మా షిండే గైక్వాడ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



మహాయజ్ఞంలో అరుణ్ షిండే గైక్వాడ్ పాటిల్ తదితరులు

ఆలయ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం

నల్లకుంట: ఆర్కేపురం ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్‌గా కానాల శ్యాంసుందర్ రావు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణా రావు తదితరులు హాజరై శ్యాంసుందర్ రావును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన తలారి రమేశ్‌నేత, పాలక మండలి సభ్యులుగా నియమితులైన బొడ్డుపల్లి మహేందర్, దుర్గా ప్రసాద్, పి. వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, ఉమామహేశ్వరి, ఎం. శ్రీనివాస్ గుప్తా, శ్రీమన్నారాయణ, సుజాత, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీబీఎస్ఎస్ ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, కోశాధికారి మంత్రి సునీల్, దేవులపల్లి అశోఖ్ కుమార్, అక్కినేపల్లి పురుషోత్తమ రావు, గూడ రాజేశ్వర రావు, గూడ జయరాం, గుండ్లపల్లి శ్యాంసుందర్ రావు, విజయ్ కుమార్, ఎస్ రఘు, టీబీఎస్ఎస్ బడంగ్‌పేట అధ్యక్షుడు మంగు రాఘవ రావు, గంప మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



శ్యాంసుందర్ రావును సన్మానించిన పోచంపల్లి రమణారావు

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న, త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

నల్లకుంట: శ్రీరామకోటి దివ్య యజ్ఞం పవన్ కుమార్ రామానుజ దాసు ఆధ్వర్యంలో న్యూ నల్లకుంటలో సీతారామచంద్ర స్వామి దివ్య కల్యాణాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమం నుంచి వచ్చిన శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన కల్యాణ వేడుకల్లో 65 మంది దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది భక్తులకు ఆంజనేయ స్వామి డాలర్లు, రామకోటి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.



భక్తి శ్రద్ధలతో గురువందనం, గో పూజ

నల్లకుంట: ధ్వజస్థంభ పునః ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా నల్లకుంట టీఆర్టీ కాలనీలో గల విజయ గణపతి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య గురువందనం, గో పూజ, అష్టోత్తర శతకల స్థాపన మంటపారాధన చేశారు. సాయంత్రం ఆదివాసాంగ హోమాలు, ప్రదోష పూజలు కావించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, ధ్వజస్థంభ కార్యనిర్వాహక దాతలు సత్తి చిన్న గంగిరెడ్డి విజయలక్ష్మి దంపతులు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సునీత, నల్లమిల్లి పెదరామకృష్ణా రెడ్డి భవానీ దంపతులతో పాటు భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నేడు ధ్వజ స్థంభ పునః ప్రతిష్ఠ

ఈనెల 14న (నేడు) ఉదయం 9 గంటలకు గోపూజ, మంటపారాధన, 11.04 నిమిషాలకు యంత్ర ప్రతిష్ఠ ధ్వజ స్థంభ స్థాపన ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు. అనంతరం సిద్ధిబుద్ధి సహిత విజయ గణపతి కల్యాణం ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు కేందమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు పలువురు కార్పొరేటర్లను ఆహ్వానించామని ఆయన తెలిపారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

'మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి'

కాచిగూడ: మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ చైర్మన్ కోల జనార్దన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాచిగూడలో గుజ్జ కృష్ణ అధ్యక్షతన ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ ప్రతినిధుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ డెమోక్రటిక్ మహిళా జేఏసీ చైర్‌పర్సన్‌గా గోగులమండ స్వరూప ఎంపిక కాగా, ఆమెకు కోల జనార్దన్ నియామకపు పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి పగడాల సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్, మీనగ గోపి, ఉదయ్ నేత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓబీసీ డెమోక్రటిక్ జేఏసీ చైర్మన్ కోల జనార్దన్

బీజేపీ నేతల బస్తీ బాట

అంబర్‌పేట: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ నేతలు బాగ్‌అంబర్‌పేట, అంబర్‌పేట డివిజన్లలో ఆదివారం బస్తీ బాట నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర నాయకుడు పాపారావు, బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు చుక్క జగన్, అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నరేశ్, కృష్ణగౌడ్, అజయ్ కుమార్, గోవర్ధన్‌రెడ్డి నాగభూషణం చారి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌అంబర్‌పేటలో బస్తీ బాటలో నేతలు

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు



పాశం రవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

చిక్కడపల్లి: పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ కోసం అహర్నిషలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం రవిని బీఆర్ఎస్ యువ నేత ముఠా జైసింహతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీఎస్ శ్రీనివాస్‌రావు యాదవ్, పాస్టర్ సీహెచ్ డెనియల్, ప్రభాకర్, శామ్యూల్, డేవిడ్, రోజా, కిశోర్, నేతలు పున్న సత్యనారాయణ, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

'కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి'

కవాడిగూడ: కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని తెలంగాణ దళిత రిజర్వేషన పోరాట సమితి వ్యవస్థాపకుడు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ దళిత రిజరేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నోట్లపై అంబేడ్కర్ చిత్రపటాన్ని ముద్రించేలా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్, గౌరవ అధ్యక్షుడు నగేశ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బండి అజయ్, శేషన్, జనార్దన్ పెద్దలు పాల్గొన్నారు.



నిరసనలో మాట్లాడుతున్న గంధం సుమన్ మాదిగ

కరాటేతో ఆత్మ రక్షణ, మానసిక ధృడత్వం



సర్టిఫికెట్ల ప్రదానోత్సవంలో కార్పొరేటర్ ఎ.పావని తదితరులు

చిక్కడపల్లి: కరాటే ఆత్మ రక్షణతో పాటు మానసిక ధృఢత్వానికి దోహద పడుతుందని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని అన్నారు. గోల్డన్ డ్రాగన్ అకాడమీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కిడ్ హుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం జరిగిన గ్రేడింగ్ సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కిడ్స్ స్కూల్ చైర్మన్ మనోజ్ కొఠారి, కరాటే అకాడమీ ఫౌండర్ విక్కీ మాస్టర్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, శ్రీకాంత్, ఆనంద్‌రావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: యువత అన్ని రంగాల్లో రాణించాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు ఈశ్వరప్ప అన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి మే 1 వరకు నిర్వహించే క్రికెట్ పోటీల ట్రోఫీని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 34 జట్లు పాల్గొంటాయని తెలిపారు. అప్పా జంక్షన్ వద్ద గ్రౌండ్‌లో పోటీలు జరుగుతాయన్నారు. విజేతకు రూ. 55.555, ద్వితీయ రూ. 22.222 అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేశ్ మిట్టల్, ఎం అనిల్, దొడ్డి ప్రవీణ్, అజయ్ కుమార్, కే .శివ రంజిత్ కుమార్, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.

రామదాసు సాహితీ కళాసేవా సంస్థ వార్షికోత్సవం



సంపుటిని ఆవిష్కరించిన వీడీ రాజగోపాల్ తదితరులు

చిక్కడపల్లి: త్యాగరాయ గానసభలో రామదాసు సాహితీ కళాసేవా సంస్థ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రచయిత దూత రామకోటేశ్వర్‌రావు రచించిన 'నాన్నా బ్రో కథానిక' సంపుటిని ఏపీ మైన్స్ పూర్వ డైరెక్టర్ వీడీ రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లాభాపేక్ష లేకుండా రెండేళ్లుగా సంస్థ ఎంతోమంది కవులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అంతకుముందు నిర్వహించిన కవి సమ్మేళనంతో కవులు, కవయిత్రులు స్వీయ కవితలను చదివారు. ప్రముఖులు రామకృష్ణ, చంద్రమౌళి, గంట మనోహర్‌రెడ్డి, రాధాకుసుమ, చంద్రశేఖర్‌రావు, దూత రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి పోటాపోటీగా పాలాభిషేకాలు

ముషీరాబాద్: అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా పాలాభిషేకం చేయడం వివాదంగా మారింది. బీజేపీ అగ్ర నాయకులు పార్లమెంట్‌లో అంబేడ్కర్‌ను అవమానించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతలు అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేయగా, బీజేపీ నేతలు అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. భోలక్‌పూర్ డివిజన్ ఇందిరానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి దళిత మోర్చా నగర అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ.. అంబేడ్కర్ జన్మించిన స్థలం, చదివిన కేంద్రాన్ని రూ.900 కోట్లతో అభివృద్ధి చేయాలని ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయించారన్నారు. అంబేడ్కర్ ఎంపీగా నిలబడితే కాంగ్రెస్ నేతలే ఓడించారని గుర్తుచేశారు. అందువల్లే దేశ వ్యాప్తంగా అంబేడ్కర్ విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర నాయకులు నందగిరి నర్సింహ, సీకే శంకర్ రావు, కన్వీనర్ రమేశ్‌రాం, జాయింట్ కన్వీనర్ మహేశ్‌కుమార్, నాయకులు కృష్ణ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్ తదితరులు

బీజేపీ నేతలు పాలాభిషేకం చేయడం సిగ్గుచేటు: అనిల్‌కుమార్‌యాదవ్

భోలక్‌పూర్‌లోని ఇందిరానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షుడు మేడి సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి క్షీరాభిషేకం చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అంబేడ్కర్ విగ్రహాలకు పాలాభిషేకం చేస్తూ బీజేపీ కపట ప్రేమను చూపుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.వెంకటేశ్, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, ఆర్.కల్పన యాదవ్, భోలక్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జఫీర్‌ఉద్దీన్, సీనియర్ నాయకులు పరమేశ్, మారిశెట్టి నర్సింగ్‌రావు, నరేందర్ బాబు, భాస్కర్, పాశం అనిల్‌కుమార్‌యాదవ్, సంగపాక వెంకట్, అరుణ్, రఘు పాల్గొన్నారు.